APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం

పంపుటి : 1 | సంచిక : 2 | ఒంగోలు | గురువారం 4-9-2025 | APTEL/25/A2326 | ఎడిటర్ : నరల మురళీ | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar




## రష్యాతో భారత్ మరింత ముందుకు



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** పాక్‌లో ఆందోళన దక్షిణాసియా భద్రతా సమీకరణంలో ప్రతిసారి కొత్త పుట రాసేది ఆయుధాల కొనుగోళ్లే. ఇటీవల "ఆపరేషన్ సిందూర్"లో భారత వాయుసేన వినియోగించిన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్‌లో సృష్టించిన భయాందోళన ఇప్పటికీ తగ్గలేదు. దక్షిణాసియా భద్రతా సమీకరణంలో ప్రతిసారి కొత్త పుట రాసేది ఆయుధాల కొనుగోళ్లే. ఇటీవల "ఆపరేషన్ సిందూర్"లో భారత వాయుసేన మిగతా 2లో

## నక్సలైట్లు తేల్చుకోవాలి

ఎన్‌కౌంటర్ అవుతారో లేదా ప్రాణాలు కాపాడుకుంటారో సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను సత్కరించిన అమిత్‌షా



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు నరేంద్ర మోదీ ప్రభుత్వం విశ్రమించబోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయి ప్రాణాలు నిలుపుకోవడమో లేదా భద్రతా బలగాలు చేతిలో మిగతా 2లో

## బంగాళాఖాతంలో అల్పపీడనం



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** వాయవ్య బంగాళాఖాతంలో బుధవారం ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా ఒడిశా వైపు కదులుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రానున్న 24 గంటల్లో మిగతా 2లో

# ఎరువులపై తప్పుడు ప్రచారం



### ప్రతి రైతుకు సకాలంలో యూరియా: సీఎం చంద్రబాబు

**గందరగోళం సృష్టిస్తే సంగతి తెలుస్తా**

**జగన్‌కు జనం ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు.. త్వరలోనే రైతులతో సమావేశం**

**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** విష ప్రచారం వ్యాప్తి చేయటమే పనిగా పెట్టుకుందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ప్రతీ రైతుకు సకాలంలో యూరియా సరఫరా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసారు. కొందరు కావాలని ఉద్దేశపూర్వకంగా ఎరువులు మళ్లించి దుష్ప్రచారం చేస్తారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని చోట్ల ఫేక్ మనుషుల్ని పంపించి గొడవలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కృష్ణా జిల్లాలో వైఎస్సార్సీపీ మనుషులు ఉద్దేశపూర్వకంగా ఎరువులు హైజాక్ చేసి గొడవకు పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఈ రోజు వరకూ 94,892 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, వచ్చే 10 రోజుల్లో 44,508 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి రానుందని సీఎం తెలిపారు.

**గందరగోళం సృష్టిస్తే సంగతి తెలుస్తా :** రైతుల ముసుగులో వైఎస్సార్సీపీ కార్యకర్తలు గందరగోళం సృష్టిస్తే వారి సంగతి తెలుస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పశువుల కంటే హీనంగా ప్రవర్తిస్తుంటే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా రాసే అబద్ధపు వార్తల్ని ఫేక్ అని ఖండనలు ఇచ్చుకోవటమే తమ పనా అన్నారు. గుడ్డ కాల్చి ముఖాన పడేసి తుడుచుకోండి అనే పిచ్చి పిచ్చి ఆటలు వైఎస్సార్సీపీ నేతలు ఆడొద్దని హెచ్చరించారు. గత 10 రోజుల్లో 28000 మెట్రిక్ టన్నుల సరఫరా జరిగిందని తెలిపారు. 2 లక్షల 71 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రంలో అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. విజిలెన్సు తనిఖీలు చేసి కేసులు నమోదు చేశామని ఇంకా 1284 మెట్రిక్ టన్నుల యూరియా కూడా సీజ్ చేశామని సీఎం తెలిపారు. ఈ ఖరీఫ్‌లో బఫర్ స్టాక్‌తో కలిపి 6.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచామని సీఎం వ్యాఖ్యానించారు. గత సీజన్?తో పోల్చుకుంటే ఈ రోజు నాటికి 97000 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా సరఫరా చేశామని ప్రస్తుతం 4900 రైతు సేవా కేంద్రాలు, 1890 పీఏసీఎస్?లు, 8150 ప్రైవేటు డీలర్ల వద్ద ప్రస్తుతం 70000 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని వెల్లడించారు. ఈ క్రమంలో రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. భవిష్యత్ అవసరాలకు కూడా అవసరమైన సరఫరా చేస్తామని ఇంకా వచ్చే రబీ సీజన్ నాటికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 9.38 లక్షల టన్నులు కేటాయింపులు ఇప్పటికే చేసుకున్నామని సీఎం తెలిపారు.

**జగన్‌కు జనం ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు :** ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని అడగటానికి జగన్?కి బుద్ధి ఉండాలని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా తానివ్వాలా లేక ప్రజలు ఇస్తారా అని అన్నారు. తనకు ముఖ్యమంత్రి హోదా ప్రజలిచ్చారని వెల్లడించారు. 19 సీట్లు ఉంటే కానీ సాధ్యం కాని మిగతా 2లో

# లిక్కర్ కేసులో సిట్ సోదాలు

**బయటపడుతున్న ఆసక్తికర విషయాలు... మద్యం కేసులో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లో సిట్ బృందాల సోదాలు - వరుస తనిఖీల్లో బయటపడుతున్న డొల్ల కంపెనీల వివరాలు**



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో సిట్ తనిఖీల్లో ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. వరుస తనిఖీల్లో డొల్ల కంపెనీల వివరాలకు పొంతన లేదు. రికార్డుల్లో కంపెనీ పేరు ఒకటి ఉండగా, భౌతికంగా మరో కార్యాలయం ఉంది. లిక్కర్ స్కాంలో నిందితుల లింకులు, చైన్ బహిర్గతమై బండారం బట్టబయలు అవుతోంది. లిక్కర్ స్కాంలో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్?లలో సిట్ బృందాల సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు చేస్తోంది. చిత్తూరులోని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన ఇన్ఫ్రా కంపెనీలో తనిఖీలు చేపట్టారు. చిత్తూరులోని బీవీరెడ్డి కాలనీ, నలందా నగర్, నిఖిలానంద అపార్ట్?మెంట్?లోని కార్యాలయంలో సిట్ తనిఖీలు చేస్తోంది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రశాంతి హిల్స్?లో ఫ్లాట్ నెంబర్ 35లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన కంపెనీలోను తనిఖీలు చేపట్టారు. చిత్తూరు సీఎంఆర్ కంపెనీ వద్దకు తనిఖీలకు వెళితే అక్కడ వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ పేరుతో బోర్డు ఉంది. వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ కంపెనీ వైఎస్సార్సీపీ నేత విజయానంద్ రెడ్డి సంస్థగా గుర్తించారు. డైరెక్టర్లుగా సజ్జల భార్గవ్ రెడ్డి, ప్రద్యుమ్న: ఇదే కార్యాలయంలో జరిపిన తనిఖీల్లో మోహిత్ రెడ్డి కంపెనీ వివరాలు, విజయానంద్ రెడ్డి కంపెనీ వివరాలు బయటపడ్డాయి. హైదరాబాద్?లో ప్రశాంతి హిల్స్?తో భీం స్పేస్ కార్యాలయానికి వెళితే అక్కడ ఇషా ఇన్ఫ్రా పేరుతో బోర్డు ఉంది. ఇషా ఇన్ఫ్రా కంపెనీలో డైరెక్టర్లుగా సజ్జల భార్గవ్ రెడ్డి, ప్రద్యుమ్న ఉన్నారు. ఎన్నికల సమయంలో రూ.8 కోట్లు పట్టుబడగా అవి తనవే అని ప్రద్యుమ్న క్లెయిమ్ చేసుకున్నారు. 2024లో మిగతా 2లో



### ప్రభుత్వ పాఠశాలలో

# స్మార్ట్ కిచెన్

**ప్రారంభించిన మంత్రి లోకేశ్?**

**కడప, ప్రజలకు చేరువ ప్రతినిధి :** కడప జిల్లాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన - పార్టీ స్థితిగతులపై ఎమ్మెల్యేలతో చర్చ - సీకే దిన్నె హైస్కూల్‌లో సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభం కొప్పర్తి పారిశ్రామికవాడ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి లోకేశ్? స్పష్టం చేశారు. కడప జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆయన జిల్లాలో పార్టీ బలోపేతంపై పార్టీ ఎమ్మెల్యేలు, కీలక నేతలకు దిశానిర్దేశం చేశారు. కమలాపురం నియోజకవర్గం సీకే.దిన్నె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో దేశంలోనే తొలిసారి ఏర్పాటు చేసిన మిగతా 2లో

### ప్రైవేట్ ట్రావెల్స్ ప్రారంభించిన

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర





**కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ నందు జివిస్టి ప్రైవేట్ ట్రావెల్స్ ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి బుధవారం ప్రారంభించారు కనిగిరి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ ప్రైవేట్ ట్రావెల్స్ ను బుధవారం నుంచి సర్వీసులు ప్రారంభించారు పామూరు టు హైదరాబాద్ కనిగిరి, పొదిలి, దర్శి, వినుకొండ మీదుగా ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### 8వ జోన్ పరిధిలో సుమారు రూ. 13.89 కోట్లతో పలు అభివృద్ధి పనులకు

# నగర మేయర్ శంకుస్థాపన

**విశాఖపట్నం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** నగరాభివృద్దే ప్రథమ కర్తవ్యం గా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ నిధులతో 8వ జోన్ పరిధిలోని 93, 94, 97 వార్డుల పరిధిలో సుమారు రూ. 13.89 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఆయా వార్డు కార్పొరేటర్లు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్దే ప్రథమ కర్తవ్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, జీవీఎంసీ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేయడం జరుగుతుందన్నారు. 8వ జోన్ 93, 94, 97 వార్డుల పరిధిలోని కృష్ణ నగర్, దుర్గా నగర్ ప్రహ్లాదపురం, వేపగుంట, అప్పలనరసయ్య కాలనీ, ముచ్చుమాంబ కాలనీ, పురుషోత్తపురం, జోగులాంబ బస్టాండ్, చాణక్య నగర్, కిషోర్ లేఔట్ తదితర ప్రాంతాలలో సుమారు రూ. 13.89 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు, కల్వర్టులు, బి.టి రోడ్లు, స్మశాన వాటిక షెడ్లు, ప్లాట్ ఫామ్, రిటైనింగ్ వాల్, ఆర్ సి సి ఎస. డబ్ల్యూ కాలువలు నిర్మాణానికి పెందుర్తి శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేసామన్నారు. అలాగే మిగిలిన వార్డులను అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మేయర్ తెలిపారు . అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, పెందుర్తి నియోజకవర్గం లో ఉన్న ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిగతా 2లో



ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం

# సంపాదకీయం

## ఉచిత బస్సు-కార్మికుల పస్తు

ప్రభుత్వం స్త్రీలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్ట్ 15 నుంచి అమలు చేయడంతో ఆటోలతో జీవనం సాగిస్తున్న డ్రైవర్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. కిరాయిలు లేక స్టాండల్లో కదలుకుండా ఉన్న ఆటోలు మరోపక్క, అప్పులు చేసి కొన్న ఆటోలకు కిస్తీలు కట్టకుండా ఏం చేయాలో తెలియక దిక్కులు చూస్తున్నారు. గతంలో కరోనా సమయంలో కూడా ఇన్ని ఇబ్బందులుపడలేదని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి పథకం అమలు చేయడంతో ఆటో నడుపుకుంటున్న లక్షలాది మంది నిరుద్యోగ యువత పరిస్థితి దారుణంగా తయారైంది. ఉమ్మడి జిల్లాలో 20 వేల మంది వరకు ఆటోలతో జీవనం గడుపుతున్న కార్మికులకు, ఇదే రంగంపై పరోక్షంగా మరో 8 వేల మంది కార్మికులకు పూట గడవడం గగనంగా మారింది. ప్రభుత్వాలు చదువుకున్న యువతకు ఉపాధి కల్పించకపోవడం, పారిశ్రామిక రంగం అభివృద్ధి చేయకపోవడంతో కొందరు సొంత డబ్బుతోను, ఎక్కువ మంది ఫైనాన్స్ కంపెనీల్లో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఆటోలను, క్యాబ్ లను కొనుగోలు చేసుకొని చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకొంటున్న ఈ రంగంపై ఆధారపడ్డారు. ప్రభుత్వం ఒక్క నిర్ణయంతో వీరంతా రోడ్డున పడ్డారు.ఓలా, ఉబర్ తో ఇప్పటికే కష్టమైన జీవనంగత ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలైన ఓలా, ఉబర్ సంస్థలకు అనుమతులు ఇవ్వడంతో అవి ఎక్కడపడితే అక్కడ చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని పట్టణాల్లోనూ, చివరకు పల్లెటూర్లలో ప్రవేశించడంతో పనులు లేకుండా రోజుకు చాలీచాలని ఆదాయంతో జీవితం నెట్టుకువస్తున్న ఆటో కార్మికులపై ప్రభావం పడింది. ఇప్పుడు స్త్రీ శక్తి పథకంతో ఉన్న కిరాయిలు లేక జీవనం రోడ్డునపడింది. వాహన మిత్ర ఊసు లేదు॥% సంక్షేమ బోర్డు జాడ లేదు..గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆటో కార్మికులకు ఏడాదికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున వాహమిత్ర పథకం కింద అందజేసింది. ఎన్నికలకు ముందు కూటమి నాయకులకు ప్రతి కార్మికుడికి ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నేటికీ 15 నెలలు వచ్చినా నేటికీ దాని ఊసే లేదు. నారా లోకేష్ పాదయాత్రలో ఆటో రంగంపై ఆధారపడిన కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, అన్ని విధాలా ఆదుకొంటామని ఇచ్చి హామీ అమలు చేయలేదు సరికదా, దాని గురుంచి ఏ నాయకుడు నోరు మెద పడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉచిత బస్సు పథకానికి వ్యతిరేకం కాదు ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకానికి ఆటో కార్మికులు వ్యతిరేకం కాదని, ఈ పథకం అమలు చేసే ముందు ప్రభుత్వం కార్మికులతో చర్చించకుండా బాధ్యతారహితంగా వ్యవహరించిదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పథకం అమలు వల్ల ఇదే రంగంపై కొన్ని లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచక పోవడం, నష్టపోతున్న ఆటో కార్మికులకు న్యాయం చేయక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రత్యామ్నాయం చూపాలి స్త్రీ శక్తి పథకానికి ఎవరూ వ్యతిరేకం కాదు. అలాగని ఇదే రంగంపై ఆధారపడి బతుకు తున్న కార్మికులకు అన్యాయం చేస్తుంటే కార్మిక సంఘాలు ఊరుకోవు. వీరికి ప్రత్యాయామం చూపించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లైసెన్స్ ఉన్న ప్రతి కార్మికునికి రూ.20 వేలు చొప్పున వాహన మిత్ర పథకం ద్వారా అందజేయాలి. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అన్ని రకాలుగా లబ్ధిచేకూర్చేలా కృషి చేయాలి.ఎన్వై నాయుడు,సిఐటియు జిల్లా కార్యదర్శి.కార్మికులను ఆదుకోకపోతే మరణమేప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. గత 20ఏళ్లుగా ఇదే ఉపాధిగా చేసుకొని బతుతున్నాం. పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఉంది. రోజు వారీ కిరాయిలు కూడా పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో కుటుంబం పూట గడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం కార్మికులకు ప్రత్యామయంగా ఏదైనా చేయకపోతే రాబోయే రోజులు దుర్భరం. భవిష్యత్తును తలుచుకొంటేనే భయంగా ఉంది.

(మొదటి పేజీ తరువాయి)

## రష్యాతో భారత్ మరింత

వినియోగించిన ఎస్%-%400 గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్‌లో సృష్టించిన భయాందోళన ఇప్పటికీ తగ్గలేదు. ఇప్పుడు అదే వ్యవస్థకు మరిన్ని యూనిట్ల కొనుగోళ్లు జరగవచ్చనే సమాచారం ఇస్లామాబాద్‌లో మరోసారి ఆందోళన రేకెత్తిస్తోంది. రష్యా రక్షణ రంగాధికారులు భారత్‌తో అదనపు డెలివరీలపై చర్చలు జరుగుతున్నది. ఈ సమాచారం బయటకు రావడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

ఆ విషయంలో తగ్గేదేలేదు.. ఈ పరిణామంలో ప్రధానంగా రెండు అంశాలు స్పష్టమవుతున్నాయి. మొదటిది, భారత్ తన భద్రతా అవసరాల్లో ఎటువంటి రాజీ పడదని, అమెరికా వంటి పాశ్చాత్య ఒత్తిళ్లను పట్టించుకోదని. రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ కూడా ఈ విషయాన్ని బహిరంగంగానే అంగీకరించింది. రెండో విషయం, పాకిస్తాన్ వైమానిక శక్తి ఇప్పటికీ రక్షణాత్మక మోడ్‌లోనే ఉన్నదని. ఆపరేషన్ సిందూర్ సమయంలోనే ఎఫ్-16 జెట్లు సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ఇందుకు ఉదాహరణ. అంతర్జాతీయ మార్కెట్లో ఇండియాకు ప్రాధాన్యం భారత్-రష్యా సంబంధాలు కేవలం కొనుగోళ్లకే పరిమితం కావడం లేదు. ట్యాంకులు, యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు, రైఫిల్స్ నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వరకు అనేక ఉత్పత్తులు భారత్‌లోనే తయారు అవుతున్నాయి. దీని వలన సాంకేతిక స్వావలంబన బలోపేతం అవుతూనే, అంతర్జాతీయ మార్కెట్లో భారత్ ప్రాధాన్యత పెరుగుతోంది. అరుదైన టెక్నాలజీ.. ఎస్-%00 వ్యవస్థ ప్రత్యేకత దాని దూరప్రయోగ సామర్థ్యం. 400 కిలోమీటర్ల రేంజ్‌లో లక్ష్యాన్ని ఛేదించే ఈ టెక్నాలజీ ప్రపంచంలోనే చాలా అరుదైనది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఈ సామర్థ్యం ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. ఇక భారత్ మరిన్ని యూనిట్లు పొందితే, పాక్ వాయుసేనపై ఒత్తిడి మరింతగా పెరగడం ఖాయం. మొత్తం మీద, ఈ పరిణామం కేవలం ఆయుధాల లావాదేవీలే పరిమితం కావడం లేదు. ప్రాంతీయ శక్తి సమీకరణాలపై నేరుగా ప్రభావం చూపే అంశం. అందుకే పాక్ కనుకు తీయడం కూడా గగనమే.

## నక్సలైట్లు తేల్చుకోవాలి

హతమవ్వటమో తేల్చుకోవాలన్నారు. వారికి ఈ రెండే దారులు ఉన్నాయని తేల్చిచెప్పారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును విజయవంతంగా పూర్తి చేసిన సీఆర్?పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను కేంద్ర హోంమంత్రి అమిత్? షా ఢిల్లీలో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేసారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని అమిత్ షా కొనియాడారు. వేడి, ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు, మందుపాతరల ప్రమాదాలను లెక్కచేయకుండా కర్రెగుట్టలో భద్రతా బలగాలు మావోయిస్టుల బేస్ క్యాంపును విజయవంతంగా ధ్వంసం చేశాయిని ప్రశంసించారు. వెనుకబడిన ప్రాంతాలలో పాఠశాలలు, ఆస్పత్రుల నిర్మాణాలను అడ్డుకొని మావోయిస్టులు గిరిజనులకు తీవ్ర నష్టం కలిగించారని అమిత్ షా మండిపడ్డారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా 6.5 కోట్ల మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు.

21 ఎన్‌కౌంటర్లు

నక్సల్స్ ఏరివేత కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు అగ్రనాయకులు సహా అనేక మంది హతమయ్యారు. భద్రతా దళాలు మొత్తం 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్?లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. చత్తీస్?గఢ్? పోలీసులు, సీఆర్‌పీఎఫ్? సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్?ను విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్?లో మొత్తం 21 ఎన్?కౌంటర్లు జరిగాయి. 16మంది మహిళ కేడర్స్?తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి ాా=, ×చీూాా, ఇతర ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బీజాపూర్, నారాయణపూర్, సుక్మా, కాంకేర్, దంతేవాడ జిల్లాల్లో 67 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడారు. వారిలో 49 మందిపై 2 కోట్ల 27 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోగా వారికి ప్రోత్సాహకంగా 50 వేల రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. దంతేవాడలో 15 మంది, కాంకేర్‌లో 13, నారాయణపూర్‌లో ఎనిమిది మంది, సుక్మా ఎస్?పీ ఎదుట ఐదుగురు మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. కాగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం వల్ల నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు అధికారులు తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు మరణించారని, 803 మంది అరెస్టు కాగా 431 మంది లొంగిపోయారని పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

ఉత్తర కోస్తాలో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ వాతావరణ శాఖ అధికారి జగన్నాథ కుమార్ తెలిపారు. తీరం వెంబడి 40 కి.మీ. నుంచి 60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీయొచ్చని, సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. వచ్చే వారం ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. విశాఖలో భారీ వర్షం – రోడ్లన్నీ జలమయం : విశాఖలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. గాజువాకలోని బస్టాప్ చుట్టూ వరద చేరడంతో విద్యార్థులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరద ప్రవహించడంతో రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి.

సంతబొమ్మాళిలో 91.7 మిల్లీమీటర్ల వర్షం : కోస్తా జిల్లాల్లో మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తొలుత వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేసింది. అయితే శ్రీకాకుళం జిల్లాలో మినహా ఎక్కడా భారీ వర్షాలు కురవలేదు. కర్నూలు, విజయనగరం, పార్వతీపురం మన్యం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో 91.7, పలాసలో 79.7, టెక్కలిలో 59 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

తమ్మిలేరు ఏలూరు నగరాన్ని చుట్టుముట్టింది

ఏలూరు అర్బన్, రూరల్ పరిధిలోకి వరద చేరడంతో లోతట్టు ప్రాంతాలు మునిగాయి. కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, అధికారులు మంగళవారం శనివారపుపేట కాజ్‌వే, బాలయోగి వంతెన, తంగెళ్లమూడి వంతెన తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వరదల వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వానల వల్ల తమ్మిలేరు, ఎర్రకాల్వ, గోదావరి తీర ప్రాంతాలతో పాటు కొల్లేరు నిండాయని తెలిపారు. తమ్మిలేరు వరద కారణంగా చింతలపూడి, లింగపాలెం, పెదవేగి, చాట్రాయి, ముసునూరు మండలాల్లోని గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఎర్రకాల్వ వరద కారణంగా జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెంలో ముంపు పరిస్థితులు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో లైఫ్ జాకెట్లు, రోప్‌లు వంటివి సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రజలెవరూ వరద ఉద్ధృతి ఉన్న ప్రాంతాలకు వెళ్లవద్దని, కొల్లేరు గ్రామాల్లో పడవల్లో ప్రయాణించవద్దని సూచించారు.

వరద మరో వారం : గోదావరిలో మరో వారం రోజుల పాటు తొమ్మిది నుంచి పది లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగనున్నట్లు జల వనరుల శాఖాధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు అల్పపీడనం ప్రభావంతో వరద కొనసాగే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద తగ్గుముఖం పట్టినా భద్రాచలం వద్ద తిరిగి పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రానికి ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద నీటిమట్టం 32.35 మీటర్లకు చేరిందని, 48 గేట్ల ద్వారా 9.31 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళ్తుందన్నారు.

## ఎరువులపై తప్పుడు ప్రచారం

ప్రతిపక్ష హోదా జగన్?కు ప్రజలు ఇవ్వలేదని వెల్లడించారు. గతంలో ఓసారి కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా దక్కలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**త్వరలోనే రైతులతో సమావేశం :** ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును ఇప్పటికే పైలట్?గా అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. రియల్ టైమ్‌లో ప్రజారోగ్యాన్ని మానిటరింగ్ చేసేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. రెచ్చగొట్టేవాళ్లు రైతుల్ని రోడ్డున పడేస్తారని వ్యాఖ్యానించారు. త్వరలోనే రైతులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. తాము ఇవాళ, రేపు, ఎల్లుండి గురించి ఆలోచించి రైతులకు ఏది బాగుంటుందన్న నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. సన్నబియ్యం వినియోగం క్రేజ్ పెరిగిందని పాఠశాలల్లో ఇప్పుడు అవే ఇస్తున్నామన్నారు. గత పాలకులు ఎండీయూల ద్వారా బియ్యం రీసైక్లింగ్ చేసి పోర్టుల నుంచి విదేశాలకు తరలించారని మండిపడ్డారు. ప్రజలు తినే ధాన్యాన్నే సాగు చేయాలని రైతులను కోరామని ఇప్పుడదే పంట వస్తోందని అలానే రైతులకు గిట్టుబాటు రావాలన్నదే తమ ప్రయత్నమని సీఎం స్పష్టం చేశారు.

**వారిపై కఠినంగా వ్యవహరిస్తాం :** రాష్ట్రంలో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కాలం చెల్లిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులు మానసికంగా ప్రశాంతంగా ఉన్నారు కాబట్టే రాష్ట్రంలో ఆత్మహత్యలు తగ్గాయన్నారు. జగన్, వైఎస్సార్సీపీ నేతలు ఊహాగానాల్లో జీవించే వింత జీవులని ఎద్దేవా చేసారు. హెరిటేజ్ ఔట్లెట్స్ అంటూ ఆరోపణలు చేస్తున్న జగన్ అసలు ఔట్ లెట్స్ ఎక్కడ ఉన్నాయో చెప్పాలని నిలదీశారు. ఎవరైనా స్వార్థ పరులు, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి స్మగ్లింగ్ చేసినా, డైవర్ట్ చేస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రస్తుతం రైతులు ఎక్కడ ఎంత యూరియాను వినియోగిస్తున్నారో కూడా లెక్కలు తీసి మీడియాకు అందిస్తామని అన్నారు. కుప్పంలో నీళ్లు పారించినా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

సోషల్ మీడియా ఉంది కదా అని తప్పుడు వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. స్టీల్ ప్లాంట్?కు రూ.12 వేల కోట్లు కేంద్రం నిధులు ఇచ్చి రివైవ్ చేస్తుంటే కొందరు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎక్కువ యూరియా వాడితే ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రమాదమని పురుగుమందులు, రసాయన ఎరువుల వాడకం తగ్గితే మంచిది దానికి అనుగుణంగా రాయితీలు కూడా ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. కాఫీ పంటకు బెర్రి బోరర్ తెగులు వచ్చింది రైతులకు పరిహారం ఇచ్చి ఆ పంటను తీసేయమని చెప్పామన్నారు. 10 లక్షల పరిహారం కింద ఇస్తున్నామని ట్రాప్?లు కూడా పెట్టి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించామన్నారు. మొన్నటి వరకూ మహిళల పైనా, నిన్న రాజధాని పైనా, ఇప్పుడు రైతులను తప్పు దోవ పట్టించేలా ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. విలువల్లేని వ్యక్తులు రాజకీయాల్లో ఉన్నప్పుడు ఇలాంటి సమస్యలు వస్తాయన్నారు.

## లిక్కర్ కేసులో సిట్ సోదాలు

వైఎస్సార్సీపీ తరఫున విజయానందరెడ్డి పోటీచేసి ఓడిపోయారు. విజయానందరెడ్డిని 2 రోజుల క్రితం విజయవాడ సిట్ కార్యాలయానికి పిలిచి విచారించిన సిట్ ఆయన ఇంటి అడ్రస్సుతో సీబీఆర్ ఇన్‌ఫ్రా కంపెనీ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. విజయానందరెడ్డి ఇంటి అడ్రస్సులో సీబీఆర్ ఇన్‌ఫ్రా ఉండటంపై సిట్ విచారణ చేస్తోంది.

## ప్రభుత్వ పాఠశాలలలో స్మార్ట్ కిచెన్

సెంట్రల్ స్మార్ట్ కిచెన్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పనితీరును పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

**వర్చువల్‌గా స్మార్ట్ కిచెన్ ప్రారంభం:** ముందుగా సీకే దిన్నె ఎంపీపీ హైస్కూలులో అధునాతన స్మార్ట్ కిచెన్‌ను ప్రారంభించారు. అనంతరం కమలాపురంలో 2, జమ్మలమడుగులో 2, కడపలో ఒక స్మార్ట్ కిచెన్‌ను మంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. వీటి ద్వారా 136 పాఠశాలల్లోని 10,323 మందికి భోజనం అందించనున్నారు. పాఠశాలలకు తరలించడానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. స్మార్ట్ కిచెన్‌ను సందర్శించి సరకుల నాణ్యత, భోజనం తయారీ విధానాన్ని లోకేశ్ పరిశీలించారు. అప్పుడే వండిన అన్నం రుచి చూశారు. తర్వాత ఆర్వో ప్లాంటు, ఆహార పంపిణీ వాహనాలను ప్రారంభించారు. తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని స్మార్ట్ కిచెన్లను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని మంత్రి మంత్రి అధికారులకు సూచించారు.

**10వ తరగతి గదిని పరిశీలించిన మంత్రి లోకేశ్?**

విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఏడాదిలో తాము చేపట్టిన సంస్కరణలు ఎలా ఉన్నాయని వాకబు చేసి, వారి నుంచి సలహాలు స్వీకరించారు. సెమిస్టర్ వైజ్ టెక్స్ట్ బుక్స్ విధానం అమలు చేయడం వల్ల మోతబరువు తగ్గిందని విద్యార్థులు తెలిపారు. సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం గతంలో కంటే బాగుందని చెప్పారు. తమ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్స్, కొత్త బెంచ్‌లు ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని కోరగా, సాధ్యమైనంత త్వరగా చేస్తామని లోకేశ్? హామీ ఇచ్చారు. ఓ విద్యార్థిని లోకేశ్?కు చిత్రాన్ని బహుకరించారు. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న యూనిఫామ్స్, బ్యాగుల నాణ్యతపై లోకేశ్? ఆరా తీయగా గతం కంటే బాగున్నాయని, బ్యాగుల సైజ్ కొంచెం పెంచాలని విద్యార్థినులు సూచించారు. ఏడాది కాలంగా విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చామన్న లోకేశ్? పారదర్శకమైన విధానాలను అమలు చేస్తున్నామన్నారు. ఒక్క పేరెంట్స్ టీచర్ మీటింగ్ తప్ప మరే విద్యేతర భారాన్ని టీచర్లపై మోపడం లేదని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా భావించి వారికి మెరుగైన విద్యనందించాలని ఉపాధ్యాయులను కోరారు.

**పలు కంపెనీలు ప్రారంభించిన లోకేశ్:** అనంతరం పెండ్లిమర్రిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను లోకేశ్ ?ప్రారంభించారు. కొప్పర్తి పారిశ్రామికవాడ అభివృద్ధిలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ ఎల్?ఈడీ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను మంత్రి ప్రారంభించారు. లిక్విడ్ క్రిస్టల్ మాడ్యూల్ తయారీ విభాగాన్ని, ఫైనల్ అసెంబ్లింగ్ యూనిట్, క్వాలిటీ డిపార్ట్‌మెంట్‌ను లోకేశ్? పరిశీలించారు. రూ.121 కోట్ల పెట్టుబడితో 300 మందికి టెక్నోడోమ్ సంస్థ ఉద్యోగాలు కల్పించనుంది. భవిష్యత్తులో ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర గృహోపకరణాలను ఉత్పత్తి చేసేందుకు రూ.55 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్ మొత్తం కలియతిరిగిన లోకేశ్? మహిళా సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌లో ఎగ్జిక్యూటివ్ సెంటర్ బిల్డింగ్‌ను మంత్రి ప్రారంభించారు. కో-వర్కింగ్ స్పేస్, ఏపీఐఐసీ కార్యాలయం, బిజినెస్ సెంటర్‌తో పాటు కన్వెన్షన్ సెంటర్, టెన్నిస్, బ్యాడ్మింటన్ కోర్ట్, పార్కింగ్ వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయి.

## నగర మేయర్ శంకుస్థాపన

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను శత శాతం ప్రభుత్వం నెరవేరుస్తుందని శాసనసభ్యులు తెలిపారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాపర్తి త్రివేణి ప్రసాద్, బల్ల శ్రీనివాసరావు, సేనాపతి వసంత, జోనల్ కమిషనర్ బి.హేమావతి, జనసేన వార్డు అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్ పిన్నింటి పార్వతి, ఆది బాబు , గంటల దివాకర్ ,ఏఎంసీ డైరెక్టర్ ఉరిటి లక్కీ గోవింద్ , గొంతిన హైమావతి , వార్డు నాయకులు కరణం కనకారావు ,ఎర్ర నాగరాజు , సేనాతి దేవుడు గారు,బంటు సురేష్ గారు, కోరుకొండ వరహాలు , రాపర్తి కిషోర్ ముక్కా సంతోష్, రాపర్తి నందు ,డుంబారి రామారావు , తనకాల శ్రీనివాసరావు, మోటూరు చైతన్య , జుత్తడ శ్రీనివాసరావు , నీటిపల్లి మహేష్ రమేష్ , చీర రాజు , మామిడి కిరణ్,సాలాపు రమణ పాల్గొన్నారు.

## ఆధునిక యంత్రాల వినియోగంపై శిక్షణ







**కందుకూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :**

కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం, అనంతపురం లోని దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ, పరీక్షణ సంస్థ ( ఎస్ ఆర్ ఎఫ్ ఎం టి టి ఐ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, అనంతపురం) సంయుక్తంగా మహిళా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాల పై మూడు రోజుల (02.09.2025 నుండి 04.09.2025 వరకు) శిక్షణ కార్యక్రమం లో భాగంగ రెండవ రోజు వోలేటివారిపాలెం లో వ్యవసాయ యంత్రాలపై అవగాహన, నడపడం, నిర్వహణ, పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ పిచికారి డ్రోన్లు, పవర్ వీడర్లు, నారు నాటే యంత్రాలు, విత్తనాలు విత్తే యంత్రాలు, వేరుశనగ కాయలు వలిచే యంత్రాలు (డికార్టిగేటర్), ఎరువులు మరియు విత్తనాలు చల్లుకొనె యంత్రాలు (బ్రాడ్కాస్టర్స్) మొదలగు యంత్రాలపై మహిళలకు శిక్షణ ఇచ్చి యంత్రాలను మహిళా రైతులచే నడిపించి వారికి వాటి వినియోగం, నిర్వహణ లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైరాడ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో వలేటివారిపాలెం నుండి మహిళా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో కందుకూరు కెవికె శాస్త్రవేత్తలు వివేక్ కామత్ , వెంకటేష్, %ా=ఖీమీు×% ఎస్ ఆర్ ఎఫ్ ఎంటిటిఐ అనంతపురం నుండి వచ్చిన శిక్షణ అధికారులు వెంకట రమణ, వెంకటేశు లు, భాస్కర్ లు , మైరాడు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్వేత , రాణి లు పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న మహిళా రైతులు వ్యవసాయ యంత్రాలపై మంచి శిక్షణ కార్యక్రమం నిర్వహించి స్వయంగా తమతో యంత్రాలను నడిపించి అవగాహన ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

### పోలేరమ్మ సన్నిధిలో
## ఆకుపాటి ప్రత్యేక పూజలు




**పామూరు/కనిగిరి, ప్రజలకు చేరువ :** ప్రకాశం జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం, కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీశ్రీశ్రీ కామేపల్లి పోలేరమ్మ అమ్మవారికి ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్య క్షులు, పామూరు పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ వారి మిత్రులు పజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆకుపాటి మరియు మిత్రులను ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### ప్రకృతి వ్యవసాయ సాగును పరిశీలించిన
## గుజరాత్ బృందం



**చీడికాడ, ప్రజలకి చేరువ ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా చీడికాడ మోడల్ మండలంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని గుజరాత్ బృందం పరిశీలించింది. మండలంలోని జి కొత్తపల్లిలో రైతులు చేసిన ప్రకృతి వ్యవసాయ సాగును బుధవారం ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ డీపీఎం లచ్చన్న ప్రకృతి వ్యవసాయం ప్రాథమిక అంశాలను వివరించారు. రైతులను వర్గాల వారీగా చర్చించి, యు ఆర్ వి ఐ యాప్ అప్డేట్స్, పీఎండిఎస్ ప్రయోజనాలు, ద్రవజీవామృతం, ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్స్, బీజామృతం వాడుకలను వివరించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు అత్యసంకలో పాల్గొన్నారు.



### పేపర్ రీసైక్లింగ్‌పై
## అవగాహన కార్యక్రమం
### పేపర్ రీసైక్లింగ్ అంటే పర్యావరణ రక్షణ
### చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఐటిసి సౌజన్యంతో సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణం లోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కాలవ విజయలక్ష్మి అధ్యక్షతన "వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పేపర్ రీసైక్లింగ్ అంటే పర్యావరణ రక్షణ అని ఈ అవగాహన ప్రతి ఒక్కరిలో కలగాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పేపర్ రీసైక్లింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారని అన్నారు. రోజువారీ జీవితంలో పేపర్ వినియోగం విస్తృతంగా ఉండటం వల్ల వాడిన పేపర్‌ను చెత్తలో పారేయకుండా రీసైక్లింగ్ చేయడం ద్వారా అడవులను కాపాడటమే కాకుండా, నీరు, విద్యుత్ వంటి విలువైన వనరులను కూడా ఆదా చేయవచ్చునని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒక టన్ను పేపర్ రీసైకిల్ చేయడం వలన సుమారు 17 పెద్ద చెట్లు, 7,000 గ్యాలన్ల నీరు, 4,000 యూనిట్ల విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు. అలాగే పేపర్ చెత్తలో కలవకుండా రీసైక్లింగ్ చేయడం వలన మట్టి, గాలి, నీటి కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చునని తెలిపారు. ప్రతి ఇంట్లో వాడిన పేపర్‌ను వేరుగా సేకరించి రీసైక్లింగ్ యూనిట్స్‌కి ఇవ్వాలని అన్నారు. పేపర్ వృథా చేయకుండా జాగ్రత్తలు పాటించాలని రీసైకిల్ చేసిన పేపర్ ఉత్పత్తులను ప్రోత్సహించాలని అని సూచించారు. ఎం ఈ ఓ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పేపర్ రీసైకిలిగ్ పై అవగాహన కలిగించి వేస్ట్ పేపర్స్ ను సేకరించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలనికోరారు. ఈ కార్యక్రమంలో పనికిరాని పాత పుస్తకాలు, పేపర్స్ సేకరించి రీసైక్లింగ్ అందించిన విద్యార్థులకు రీసైక్లింగ్ ఛాంపియన్ గా ప్రథమ, ద్వితీయ, తృతీయ సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేసినారు. కార్యక్రమంలో శానిటేరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, సార్డ్స్ సంస్థ ప్రతినిధులు ఎలీషా, పవన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### పోర్లు దండాలుతో
# వినూత్న రీతిలో నిరసన



**బుచ్చయ్యపేట, ప్రజలకి చేరువ ప్రతినిధి :** తాచేరు వద్దాది బ్రిడ్జిలను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలని సిపిఎం పార్టీ అద్వర్యంలో బుధవారం పోర్లు దండాలతో వినూత్న రీతిలో నిర్సన తెలిపారు, అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి వి శ్రీను వాసురావు రైతు సంఘం ప్రతినిధులు యస్వీ నాయుడు నాగిరెడ్డి సత్యనారాయణ మాట్లాడారు విజయ రామరాజు పేట వద్ద దాచేరు నదిపై ఉండే వంతెన కాజువే కొట్టుకు పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు, నలపై రోజులు నుండి ప్రయాణికులకు బస్సు ప్రయాణం సాగక వాహన దార్లు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పాలకులు కనీసం పట్టించు కోక పోవడం దుర్మార్గమని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే ఈబ్రిడ్జి నిర్మాణం చేసి ప్రయాణికులకు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు వంటి ముఖ్యమైన మూడు జిల్లాలకు ప్రధాన రోడ్డుగా ఉన్న ఈవంతెన శిథిలా వస్థలో చేరినప్పటి నుంచి దీనిని పునరనిర్మాణం చేయాలని కోరిన ప్రభుత్వం పట్టించు కోలేదని ఇటీవల కురిసిన వరదలతో వర్షాలతో తాత్కాలికంగా వేసిన కాజువే కూడా కొట్టుకు పోయి ఇటు మాడుగుల నర్సీపట్నం అనకాపల్లి చోడవరం వెళ్లే బస్సులు ఇతర వాహనాలు రాకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని వారు తెలియ జేశారు పూర్తిగా రవాణా స్తంభించుకోవడంతో రోజువారి పనులు చేసుకునే ఉద్యోగులు కార్మికులు రైతులు కూలీలు విద్యార్థులు ముసలి వారు సైతం అటు చీడికాడ వైపు మరొక మరో వైపు గౌరిపట్నం వైపు సుధీరంగా ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు దీని వలన ట్రాపిక్ సమస్య తీవ్ర ఉంటుందని తెలిపారు సకాలంలో ప్రయాణం సాగక పోవ డంతో పాటు ఆర్థిక భారం కూడా పెరి గిందని అన్నారు ఇక్కడ ప్రజా ప్రతి నిధులకు కనీసంగా బ్రిడ్జి నిర్మాణాలు గానీ కాజువే నిర్మాణాలు గానీ రోడ్డు వేసే పరి స్థితి కూడా లేక పోవడం సిగ్గుచేటు అని అన్నారు దీనిపై చోడవరంలో లాయార్లు కూడా కోర్టులో కేసు వేసారని తెలిపారు కోర్టు సైతం ప్రభుత్వానికి అదికారులకు చివాట్లు పెట్టడం జరింద న్నారు అయిన ప్రభుత్వానికి సిగ్గు రాలెదన్నారు రాష్ట్రంలో అత్యంత అద్వాన స్థితిలో ఈప్రాంతంలో రోడ్లు బ్రిడ్జిలు తయారు అయ్యాయని పేర్కొన్నారు ఈ రోడ్లలో ఉండే బ్రిడ్జిలు కూలిపోతున్న కనీసం పట్టించు కోవక పోవడం అన్యాయం అన్నారు దీంతోపాటు ఇటు వడ్డాది వంతెన సైతం కూలిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోలేదు అన్నారు. అనకాపల్లి వైపు వెళ్లే అనేక బ్రిడ్జిలు శిధిలావస్థలో ఉన్నా యని గోవాడ శారదా నదిపై బ్రిడ్జి కూడా ప్రమాద స్థాయిలో ఉందన్న అన్నారు బి యన్ రోడ్లో బతుకులు మయంగా మారి ప్రజలు ప్రయాణం చేయలేని స్థాయిలో ఉన్నాయ న్నారు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని శిధిలావస్థలో ఉన్న కలవర్టులు, కాజు వెలను రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని స్పష్టం చేసారు ఈ కార్యక్రమంలోస్తానిక ప్రజలు పాల్గొన్నారు.

# మంచినీటి కోసం రొడ్డెక్కిన మహిళలు

**మూడు కిలోమీటర్లమేర ఎక్కడికక్కడ నిలిసిన వాహనాలు**

**ఇక్కడ నుండి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులయ్యారు కాని అనాదిగా నీటిసమస్య మాములే**




**పొదిలి, ప్రజలకుచేరువ :** పొదిలి పట్టణంలో మంచినీటికోసం మహిళలు బుధువారం రోడ్డుకెక్కారు. పట్టణంలోని బాప్టిస్ట్ పాలెం లోగత వారం రొజులుగా వాడుక నీరు, మంచినీరు లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వారంరోజులుగా సంబందించిన అధికారులు స్పందించక పోవడంతో మహిళలు ధర్నా చేశారు . ఈక్రమంలో ఒంగోలు కర్నూలు జాతీయ రహదారిలో ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలిగింది. దాదాపు మూడుకిలోమీటర్లమేరా ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై వేమన సంఘటన స్థలానికి చేరుకొని మహిళలలకు నీళ్లువస్తాయని వారిని శాంతింపచేయడంతో ధర్నావిరమించారు. మార్కాపురం నియోజకవర్గంలో పొదిలి గుండెకాయలంటిది ఇక్కడ నుండి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అయ్యారు కాని అనాదిగా నీటిసమస్య మాత్రంకొనసాగుతునేఉంది. ఇప్పటికైనా మున్సిపాల్ కమిషనర్ గారు మంచినీటిపై ద్రుష్టిపెట్టాలని బాధితులు కోరుతున్నారు

# కొండేపి పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి




**కొండేపి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** డి.ఎస్.పి సాయి ఈశ్వర యశ్వంత్ వార్షిక తనిఖీలో భాగంగా కొండపి పోలీస్ స్టేషన్, కొండపి సర్కిల్ ఆఫీస్ ను కన్స్యూజ్ చేసి రికార్డ్స్, కేసు లను పరిశీలించి పెండింగ్ కేసు లను త్వరతిగతిన పూర్తి చేయాలని కొండపి ఎస్సై బి ప్రేమ్ కుమార్ కి పలు సూచనలు చేసి రికార్డ్స్ పై సంతృప్తి వ్యక్తం చేసారు. ఎస్డిపిఓ కొండపి మండల మహిళా పోలీస్ లకి గ్రామంలో జరిగే అసాంఘిక కార్యక్రమాల పట్ల వెంటనే సమాచారము ఇవ్వాలని, అసాంఘిక కార్యక్రమాలు చేసేవారిపట్ల, శాంతి భద్రతలకి విఘాతం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఎస్ డి పి ఓ కొండపి పోలీస్ స్టేషన్ సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోన్నారు. ఈ కార్యక్రమం లో కొండపి సర్కిల్ సోమశేఖర్ , కొండపి ఎస్ఐ బి ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో వద్ద ప్రమాదం

**భిక్షటాకున్ని ఢీకొన్న మార్కాపురం బస్సు**

**రెండు కాళ్లకు తీవ్ర గాయాలు**

**క్షతగాత్రుడినిప్రభుత్వవైద్యశాలకు తరలించిన ఆర్టీసీ సిబ్బంది**

**ప్రశ్నర్ధంగా మారిన క్షతగాత్రుడిపోషణ జీవితం**



**పొదిలి, ప్రజలకు చేరువ :** పొదిలి ఆర్టీసీడిపోవద్ద బుధవారం ప్రమాదం చోటుచేసు కుంది. ఈ ప్రమాదంలో బిక్షటాకుడు తీవ్ర గాయల పాలయ్యడు. సంఘటన వివరాలలోనికి వెళ్ళితే మార్కాపురం ఆర్టీసీ డిపోకు సందించిన ఆర్టీసీ బస్సు పొదిలి నుండి మార్కాపురం వెళ్లే క్రమంలో డిపోకు దగ్గరలో ఉన్న వేప చెట్టు కింద పండుకున్న భిక్షటాకుడిని గమనించక కాళ్ళు మీదుగా బస్సు ఎక్కింది. ఈ ప్రమాదంలో బిక్షటకుడుకి రెండు కాళ్ళు నుజ్జు నుజ్జుఅయ్యాయి. అదిగమనించ్చిన బస్సు డ్రైవర్, కండక్టర్ స్థానిక చూపారులు హుటా హుటిన స్థానిక ప్రభుత్వవైద్యాశాలకు తరలించారు. అసలే అతను రోజువారీ బిక్షాటనచేస్తేగాని అతనికి పొట్టనిండదు. అలాంటిది రెండుకాళ్ళు నుజ్జు నుజ్జు అవ్వడంతో అతనికి రోజువారీపోషణ ఏమీటనేది ప్రశ్నర్థకంగా మారింది.

### సమయపాలన
# పాటించండీ

**సకాలంలో వైద్యం అందించాలి**

**సహాయ కలెక్టర్ సాహిత్**



**పాడేరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** సమయపాలన పాటించి సకాలంలో వైద్యం అందించాలని పాడేరు సహాయ కలెక్టర్ సాహిత్ అన్నారు. బుధవారం సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడుతో కలసి పాడేరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సందర్శించారు. పర్యటనలో రోగుల విభాగం, రోగుల విభాగంలో కాసులాలిటీ, అత్యవసర కేసులు, వార్డులు - మెడికల్, సర్జికల్, గైనెక్ డిపార్ట్మెంట్ సందర్శించారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత అవసరం అన్నారు. అలాగే రోగులకు మందులు అందజేశారు. ప్రయోగశాల, ఎక్స్రే, స్కాన్ సెంటర్లు పనితీరు పరిశీలించారు. అలాగే ఆసుపత్రి - డెలివరీ రికార్డులు పరిశీలించారు. రెఫరల్ సర్వీస్, అంబులెన్స్ సేవలు పై ఆరాతీశారు. ఈ పర్యటనలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. హేమలతా దేవి, గైనకాలంజస్ట్ డా. నరసింగ రావు, వివిధ విభాగల హెచ్ఓడిలు పాల్గొన్నారు.

### దద్దాల నారాయణను
## మర్యాదపూర్వకంగా కలిసిన చందా

**లింగారెడ్డిపల్లిలో రూ.35వేలు కు వేలంలో గణేష్ లడ్డూను దక్కించుకున్న చందా నరసారెడ్డి**



**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో గణేష్ నిమజ్జోత్సవం సంద ర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహ కులు స్వామివారి లడ్డు కు వేలంపాటను నిర్వహించారు. గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చందా నరసారెడ్డి వేలంపాటలో పాల్గొని రూ.35,000 లు కు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ. 2029వ సంవత్సరంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌లి అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని స్వామిని కోరుకుంటూ లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డూ ను దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. వేలంపాటలో దక్కించుకున్న లడ్డూ తో వైసిపి ఇన్చార్జి నారాయణ యాదవ్ ను కలిసి ఆ ప్రసాదాన్ని నరసారెడ్డి పంపిణీ చేశారు.

# కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**పిలుపునిచ్చిన సిఐటియుజిల్లా కార్యదర్శి రమేష్**




**పొదిలి, ప్రజలకు చేరువ**

కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రమేష్ పిలుపునిచ్చారు. పొదిలి మండల సిఐటియు 8వ మహాసభ స్థానిక ఎన్జీఓ హోమ్ లో బుధవారం జరిగింది. ఎస్ వెంకటేశ్వర్లు, ఎం శోభారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేలా చట్టాలను సవరించి నాలుగు లేబర్ కూడా తీసుకొచ్చిందన్నారు. దీంతో కార్మిక వర్గం పోరాట శక్తి నిర్వీర్యం చేస్తుందన్నారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం స్కీం వర్కర్లకు వేతనాలు పెంచకుండా దోపిడీ చేస్తుందని విమర్శించారు. నేడు కేంద్ర ప్రభుత్వ విధానాలకు రాష్ట్ర ప్రభుత్వాలు భజన చేస్తున్నాయని బిజెపి హిందుత్వ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తెచ్చి రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందన్నారు. భారీ కేంద్ర ప్రభుత్వ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ లో 5,000 మంది కాంటాక్ట్ కార్మికులకు ఇటువంటి నోటీసులు నష్టపరిహారం చెల్లించకుండా తొలగించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పాలకులు, యాజమాన్యాల పక్షాన చేరి పరిశ్రమలలో ఎటువంటి తనిఖీలు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు పోతున్నాయన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువులను తీవ్రంగా పెరిగి అందుకు అనుగుణంగా జీతాలు పెరగకపోవడంతో ఆర్థిక అసమానతలు తారాస్థాయికి చేరాయి అన్నారు. మోడీ అండతో అదాని, అంబానీలు అడ్డు అదుపు లేకుండా అడ్డంగా ఆర్థిస్తున్నారని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల్లో కార్మిక వర్గం ఎన్నడూ ఇన్ని కష్టాలు ఎదుర్కోలేదని పాలకులు పెట్టుబడిదారులు ఒకటే కార్మిక వర్గం పై దాడి చేస్తున్నారన్నారు. యూటి ఎఫ్ జిల్లా కార్యదర్శిపి బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం చేసే పోరాటాలకు తమ పద్ధతి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల నాయకులు డి సుబ్బయ్య, కెవి నరసింహం, బి కోటేశ్వరి, నాగేశ్వరరావు, బి జ్యోతి, కే ప్రజావతి, ఏం సునీత, వై నగేష్, కే నాగమల్లేశ్వరి, బండి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇప్పగుంట, మాలే పాడు గ్రామాలలో

# పొలం పిలుస్తోంది




**పొన్నలూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** పొన్నలూరు మండలంలోని ఇప్పగుంట, మాలేపాడు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటకూ పంట నమోదు కార్యక్రమం సంబంధిత వ్యవసాయ సహాయకులు ద్వారా చేసుకోవాలని సూచించారు . ఖరీఫ్ రబీ సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు మీరు వేసే పంటను తెలియజేసి గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు,ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి, ప్రకృతి వ్యాపారిత్యాల వల్ల వచ్చే పంట నష్టం లేదా పంట పండకపోతే ఇన్సూరెన్స్, బ్యాంకు నుండి పంట రుణాలు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చునని తెలియజేశారు.అన్నదాత సుఖీభవ లో లబ్ది పొందని రైతులు చనిపోయిన వారు, తప్పుగా ఆధార కార్డ్ లింక్ అయినవారు, బ్యాంక్ నందు ఎన్ పి సి ఐ కాని రైతులు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి సచివాలయం లో సరిచేసుకోవాలనీ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసి వాటి ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో పంపిణీ చేసేందుకు సంఘాలను బలోపేతం చేయాలని సెక్రటరీలకు సూచించారు.ఇప్పగుంటలో పొన్నలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఉన్న%శీ%.కొండలరావు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా గ్రామాలలో అవసరమైన ఎరువులను యుద్ధప్రదిపదికన అన్ని గ్రామాల రైతులను సంప్రదించి సకాలంలో పంపిణీ చేస్తామని తెలియజేసారు.చౌటపాలెం పశు వైద్యాధికారి పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు 7శాతం వడ్డీతో 2లక్షల వరకు బ్యాంకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని. అలాగే పశువులకు ఎదకు వచ్చినపుడు లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించి 98శాతం ఆడ దూడలు జన్మించే విధంగా కేవలం 150రూపాయలకే వీర్య నాలికలు అందుబాటులో ఉన్నాయనితెలిపారు.వీటితోపాటు పశు బీమా, గోకులం షెడ్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేసారు.పై కార్యక్రమంలో ఇప్పగుంట గ్రామ ఉద్యాన సహాయకురాలు ఐ. బ్రహ్మిని ,ఎం పి ఈ ఓ., ఎం.నాగరాజు మాలెపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు వి . నరసింహ సాయి,పశు వైద్య సహాయకురాలు మహేశ్వరి, రెండు గ్రామాల పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## రాజకీయ ఒత్తిళ్లకు సెలవుపై వెళ్లిన

# అనకాపల్లి తహశీల్దార్..?

### ఏడు రోజులు కావస్తున్న ఇన్‌చార్జ్ లేరు !..

### నెల రోజులుగా డీటీ కూడా లేరు!.. అవస్తలు పడుతున్న ప్రజలు



**అనకాపల్లి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** జిల్లా కేంద్రమైన అనకాపల్లి మండల తహశీల్దార్ ఎం.బి.అప్పారావు రాజకీయ ఒత్తిళ్లు తట్టుకోలేక సెలవుపై వెళ్లిపోయారు. ఈ ఏడాది జూల్కై 17న తహశీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన ఆయన అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల హుంకరింపులు, బెదిరింపులు తట్టుకోలేక ఎందుకొచ్చిన గొడవ అని గత నెల 28న సెలవు పెట్టేసి వెళ్లిపోయారు. ప్రస్తుతానికి నెల రోజులు సెలవు పెట్టారు. దీంతో ఏడు రోజులుగా కనీసం ఇన్‌చార్జ్ తహశీల్దార్ కూడా లేకపోవడంతో అనకాపల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదిలా వుండగా రాజకీయ కాణాచిగా పేరొందిన అనకాపల్లిలో విధులు నిర్వహించడం కష్టమని భావించిన అప్పారావు అనకాపల్లి తహశీల్దార్గా జూన్ 6న నియమించబడినప్పటికీ రాజకీయ రొచ్చులోకి ఎందుకని 37 రోజులు నిరీక్షించి తప్పనిసరి పరిస్థితుల్లో మరొక చోట పోస్టింగ్ లేకపోవడంతో విధి లేని నిశ్శహాయ పరిస్థితిలో జూల్కై 17న అనకాపల్లి తహశీల్దార్గా బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్ హెూదాను నాటి నుంచి కూడా ముళ్ల కిరీటంగానే ఆయన భావించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయి అధికార పదవిని అనుభవిస్తూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉన్న అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే భూముల పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్‌లకు సంబంధించి తాను చెప్పిన పనులు చేయాలని తహశీల్దార్‌పై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. దీనికి తహశీల్దార్ అప్పారావు నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేస్తామని తేల్చి చెప్పారు. దీనికి ఆ మాజీ ఎమ్మెల్యే ఆగ్రహంతో నానా దుర్భాషలాడారు. అదే విధంగా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో విశాఖపట్నం జిల్లా స్థాయి పదవిని అనుభవిస్తున్న సబ్బవరంకు చెందిన పరవాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి మండలంలోని కోడూరు గ్రామంలో లే అవుట్ నెం.4కు సంబంధించి రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన లబ్ధిదారుల జాబితాలో తాను చేసిన సిఫార్సులు పొందుపరచాలని డిమాండ్ చేశారు. దీనికి తహశీల్దార్ నిబంధనలకు అనుగుణంగా ఉంటే చేస్తామని లేదంటే కుదరదని ఖరాకండిగా త్రోసిపుచ్చారు. దీంతో పరవాడ మాజీ ఎమ్మెల్యే కాస్త ఆగ్రహంతో ఉగిపోయి నీ అంతు చూస్తా, చేయలేకపోతే సెలవు పెట్టేసి వెళ్లిపో అంటూ ధ్వజమెత్తారు. దీనికి కలత చెందిన తహశీల్దార్ అప్పారావు ఎందుకొచ్చిన గొడవ రావడమే భయంతో వచ్చాను, ఇక్కడ నుంచి పోవడం శ్రేయస్కరమని ఆయన సన్నిహితుల వద్ద బోరున విలపించి సెలవు పెట్టేసి వెళ్లిపోయారు.

**అవస్థలు పడుతున్న ప్రజలు :** జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో నెల రోజులు డిప్యూటీ తహశీల్దార్ లేరు, నెల రోజులు క్రితం డిప్యూటీ తహశీల్దార్గా కుమారస్వామి నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే రాజకీయ నేతల తాకిడి తట్టుకోలేక బదిలీ ప్రయత్నాలు చేసుకొని అడహాక్ తహశీల్దార్గా పాడేరుకు బదిలీపై ఆయన వెళ్లిపోయారు. నాటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉంది. అయితే సోమవారం కొత్త డిప్యూటీ తహశీల్దార్ నియమితులయ్యారు. వారం రోజులుగా తహశీల్దార్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భూ సమస్యలు, రికార్డు ఆఫ్ రైట్స్ కాపీలు, పాస్‌బుక్‌లు, కుల, ఆదాయ, వారసత్వం మొదలగు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో ఆటంకాలు ఏర్పడ్డాయి. కొత్త భూ సర్వేలకు సంబంధించి దరఖాస్తులు పెండిరగ్‌లో ఉన్నాయి. రిజిస్ట్రేషన్ అనంతరం మ్యూటేషన్ ప్రక్రియ ఆగిపోయింది. అధికారులు లేకపోవడంతో మధ్యస్థాయి సిబ్బంది ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. జిల్లాకేంద్రంలోనే ఇంత దుస్థితి ఉంటే గ్రామాల్లో మరింత కష్టాలు వస్తున్నాయి. వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రతిరోజూ కార్యాలయానికి వెళ్లి నిరాశతో తిరిగి వెనుతిరిగా వెళ్లాల్సి వస్తోంది. తహశీల్దార్ లేకపోవడంతో స్థానిక సమస్యల పరిష్కారం వాయిదా పడుతోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయి. తక్షణం అనకాపల్లి మండల తహశీల్దార్‌ను నియమించాలని ఆర్టీఐ, వినియోగదారుల రక్షణ చట్టాల ఉద్యమకర్త, ప్రభావితులు కాంద్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశామన్నారు.

# హెూంబలే.. సక్సెస్ సీక్రెట్ అదేనా?

కర్ణాటక చిత్ర పరిశ్రమలోని ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన హెూంబలే ఫిల్మ్స్ ఇప్పుడు ఓ రేర్ ఫీట్ ను సాధించింది. కెజిఎఫ్ చాప్టర్1 సినిమాతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన హెూంబలే ఫిల్మ్స్ తర్వాత సౌత్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత నుంచి కెజిఎఫ్ చాప్టర్2, కాంతార, సలార్ లాంటి పాన్ ఇండియా హిట్లతో విజయ పరంపరను కొనసాగిస్తూ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పని లేకుండా దూసుకెళ్తుంది. ఏడేళ్లలో 5 భారీ హిట్లు

**రీసెంట్ గా మహావతార్:** నరసింహ సినిమాతో అద్భుతమైన విజయం అందుకోవడమే కాకుండా ఆ సినిమాతో రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి ప్రస్తుత కాలంలో మోస్ట్ డామినేటింగ్ ప్రొడక్షన్ హౌస్ గా నిలిచింది. గత ఏడేళ్లలో 5 భారీ బాక్సాఫీస్ హిట్లను వరుసగా అందించి ఏ నిర్మాణ సంస్థ సాధించని అరుదైన ఘనతను సాధించింది హెూంబలే ఫిల్మ్స్. కన్నడ దర్శకులతో హెూంబలే రేర్ ఫీట్ అంతేకాదు, ఈ ఐదు సినిమాలకూ కన్నడ దర్శకులే వర్క్ చేయడం కూడా మరో అరుదైన విషయం. కెజిఎఫ్ నుంచి మహావతార్ వరకు, ఐదు సినిమాలూ హెూంబలే ఫిల్మ్స్ బ్యానర్ కు మంచి లాభాలను అందించాయి. ఈ ఐదు సినిమాల్లో నాలుగు సినిమాలు రూ.300 కోట్లకు పైగా కలెక్ట్ చేసి మరే ఇతర నిర్మాణ సంస్థ సాధించలేని ఘనతను సాధించింది. 5 వరుస బ్లాక్ బ్లాస్టర్ల తర్వాత అక్టోబర్ లో ఈ బ్యానర్ నుంచి కాంతార చాప్టర్ రాబోతుంది. ఈ సినిమా రూ.1000 కోట్ల గ్రాస్ ను వసూలు చేస్తుందని అందరూ భావిస్తున్నారు. ఇది కాకుండా రానున్న రోజుల్లో హెూంబలే ఫిల్మ్స్ సలార్ లాంటి మరిన్ని క్రేజీ సినిమాలను కూడా లైన్ లో పెట్టారు.

# నాటు నాటుగానే అల్లు అర్జున్



పుష్పా 2తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన అల్లు అర్జున్ ఇప్పుడు అట్లీ దర్శకత్వంలో %ూూ%22తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే.

పుష్పా 2తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన అల్లు అర్జున్ ఇప్పుడు అట్లీ దర్శకత్వంలో %ూూ%22తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కాంబినేషన్‌నే చూసి ఫ్యాన్స్‌లో భారీ హైప్ క్రియేట్ అయింది. అంతేకాదు, సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. పాన్ వరల్డ్ లెవెల్‌లో బాలీవుడ్ టాప్ స్టార్ దీపికా పదుకోనే ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే హాలీవుడ్ కు సంబంధించిన టెక్నీషియన్స్ కూడా ఇందులో భాగమవుతున్నారు. దీంతో సినిమా పాన్ ఇండియా మాత్రమే కాకుండా పాన్ వరల్డ్ లెవెల్‌లో హైప్ క్రియేట్ అవుతోంది. ఈ పాట వివరాలను ఇంకా మేకర్స్ సీక్రెట్‌గా ఉంచినా, ఇది సినిమాకి ప్రధాన హైలైట్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. నాటు నాటు కంటే హై వోల్టేజ్ స్టెప్స్ ఇక తాజాగా ఈ సినిమాలో బన్నీ డ్యాన్స్ నంబర్ గురించి పెద్ద బజ్ క్రియేట్ అయింది. ముంబైలో షూట్ చేసిన ఈ సాంగ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్స్ వేశారు. ఈ పాటలో అల్లు అర్జున్ డ్యాన్స్ స్టెప్పులు చూసి యూనిట్ సభ్యులు ఆశ్చర్యపోయారని సమాచారం. ముఖ్యంగా నాటు నాటు ఏ రేంజ్ లో క్లిక్కయ్యిందో, అదే తరహాలో ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. డ్యాన్స్ లో ఇరగదీసే బన్నీ సోలోగా నాటు నాటు కంటే హై వోల్టేజ్ స్టెప్స్ తో రెడీ అవుతున్నట్లు సమాచారం. తన వింటేజ్ ఎనర్జీని చూపించి అందరినీ మెస్మరైజ్ చేశారని టాక్. ఆ ఒక్క పాటలో పక్కా తెలుగు నాటు స్టెప్పులతో పాటు వెస్ట్రన్ కి టచ్ అయ్యే స్టెప్పులు కూడా ఉంటాయట. సంగీతం అందిస్తున్న సాయి అభ్యంకర్ ఈ సాంగ్‌ని ప్రత్యేకంగా కంపోజ్ చేసినట్లు సమాచారం. బన్నీ డ్యాన్స్‌కి సరిపోయే బీట్, స్టైల్ ఇచ్చి పాటను హైలైట్‌గా మార్చాడని ఇండస్ట్రీ టాక్. ఈ సాంగ్ లిరిక్స్, బీట్, విజువల్స్ థియేటర్లలో ఫ్యాన్స్‌ని ఉర్రూతలూగించేలా ఉంటాయంటున్నారు. ఇక ఇప్పటికే షూటింగ్ ముంబైలో జరగగా, త్వరలోనే మరో షెడ్యూల్ కోసం హైదరాబాద్కు షిఫ్ట్ కానుంది. ఇక రిలీజ్ డేట్ విషయానికి వస్తే, 2027 సమ్మర్‌కి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అప్పటినుంచే ఈ మాస్ విజువల్ ఎంటర్‌టైనర్‌కు భారీగా థియేటర్స్ రిజర్వ్ చేయబోతున్నట్లు సమాచారం.

# బికినీలో షాలిని పాండే



తాజాగా ఈ సిరీస్ లో నియాన్ గ్రీన్ (చిలుకాకు పచ్చ) బికినీలో ప్రత్యక్షమైంది. సిసిలియన్ బీచ్ లలో షాలిని ఇలా బికినీలో సేద తీరుతోంది. సరైన హిట్లు పడలేదు కానీ, అర్జున్ రెడ్డి భామ షాలినీ పాండే రేంజ్ ఈ పాటికి వేరే లెవల్లో ఉండేది. బాలీవుడ్ లో వరుసగా అవకాశాలొస్తున్నా అవేవీ విజయాలుగా మారడం లేదు. ఇంతకుముందు హిందీ అరంగేట్ర చిత్రం -జయేష్‌భాయ్ జోర్దార్- (2022) బాక్సాఫీస్ వద్ద బిగ్ ఫెయిల్యూర్. అగ్ర హీరో సరసన ఈ ఒక్కటీ హిట్టు పడినా తన స్థాయిని పెంచుకునేందుకు అవకాశం ఉండేది. మహారాజ్ చిత్రంలో అమీర్ ఖాన్ కుమారుడు సఫీస్ వద్ద అంతంత మాత్రమే. దీంతో షాలిని ఎంత బాగా నటించినా గుర్తింపు అయితే లేదు. ఇడ్లీ కడై అనే తమిళ సినిమా, రాహు కేతు అనే హిందీ సినిమా చేస్తోంది షాలిని. ఇవి రెండు పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. వీటిపై షాలిని చాలా హెూప్స్ పెట్టుకుంది. ఈలోగానే సోషల్ మీడియాల్లో ఈ భామ తన అభిమానులకు నిరంతరం టచ్ లో ఉంటోంది. షాలిని ఇటీవల హద్దులు చెరిపేసి బికినీల్లో చెలరేగిపోతోంది. తాజాగా ఈ సిరీస్ లో నియాన్ గ్రీన్ (చిలుకాకు పచ్చ) బికినీలో ప్రత్యక్షమైంది. సిసిలియన్ బీచ్ లలో షాలిని ఇలా బికినీలో సేద తీరుతోంది. అంటూ పచ్చ రంగు లవ్ ఈమోజీని షాలిని షేర్ చేసింది. దీంతో ఈ బ్యూటీ బీచ్ పార్టీలో మునిగి తేల్తోందని అర్థమవుతోంది. షాలినితో పాటు తన స్నేహితురాలైన మేకప్ ఉమెన్ కూడా ఉన్నారు. బీచ్ పార్టీ ముగియగానే తిరిగి షూటింగుల్లో జాయిన్ అవ్వాల్సి ఉంటుంది. షాలిని తాజా ఫోటోషూట్ వైరల్ గా దూసుకెళుతుంటే, పచ్చ బికినీ లో షాలిని ఎంతో స్పెషల్ గా ఉందంటూ అభిమానులు కాంప్లిమెంట్లు ఇస్తున్నారు.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006.
AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606